క్లుప్తంగా

సింగరేణి ఉత్తమ ఉద్యోగులు వీరే..

సింగరేణి(కొత్తగూడెం)/ఇల్లెందు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణిలో ఏరియాల వారీగా ఉత్తమ ఉద్యోగులను శనివారం ప్రకటించారు. ఈ మేరకు కొత్తగూడెం ఏరియాలో మిరియాల మురళీకృష్ణ(హెడ్ ఓవర్‌మెన్, పీవీకే–5 ఇంక్లైన్), సిలువేరి రామస్వామి(కోల్ కట్టర్, పీవీకే–5 ఇంక్లైన్), ఉండే లక్ష్మణ్‌రావు(ఈపీ ఫిట్టర్ కమ్ మెకానిక్), కట్ల వెంకటేశ్వర్లు(ఈపీ ఆపరేటర్, జేవీఆర్ ఓసీ), కేవీఎస్.ఫణిప్రభాత్(హెడ్ ఓవర్‌మెన్, కిష్టారం ఓసీ), మహ్మద్ అఫ్రోజ్(హెవీ డ్రైవర్, కిష్టారం ఓసీ) ఎంపికయ్యారు. అలాగే, ఇల్లెందు ఏరియాలో కె.ప్రభాకర్ (ఈపీ ఆపరేటర్, జేకే–5 ఓసీ), ఎం.నర్సయ్య, అసిస్టెంట్ చైన్ మెన్, జేకే–5 ఓసీ), జి.అనిల్(హెడ్ ఓవర్‌మెన్, కేఓసీ), ఎస్.కే.సర్వర్, ఎం.వీ.డ్రైవర్, కేఓసీ) ఎంపికయ్యారని అధికారులు తెలిపారు.

ఫొటోగ్రాఫర్‌కు అవార్డు


రామకృష్ణారావును సత్కరిస్తున్న దృశ్యం

కొత్తగూడెంఅర్బన్ : జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆర్కే స్టుడియో అధినేత వనచర్ల రామకృష్ణా రావుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు లభించింది. గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఓటు విలువ తెలియజేసేందుకు, కొత్తగా ఓటర్లుగా నమోద య్యేందుకు అధికారులతో కలిసి ఆయన లఘు చిత్రం నిర్మించారు. ఆ డాక్యుమెంటరీకి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి లభించగా రామకృష్ణారావును పలువురు అభినందించారు.

పాఠశాలకు వాటర్‌ప్లాంట్ వితరణ


ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న డీఈఓ

పాల్వంచ: పట్టణ పరిధిలోని కొమ్ముగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పర్చా వెంకట లక్ష్మీ నరసింహారావు, సరస్వతిల జ్ఞాపకార్థం కుమార్తె ఉపాధ్యాయురాలు పర్చా సత్య శ్రీదేవి రూ.70 వేల విలువ చేసే ఆర్వో వాటర్ ప్లాంట్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీదేవిని అభినందించారు. ఈ మేరకు శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను డీఈఓ ఎస్.వెంకటేశ్వర చారి ప్రారంభించారు. ఎమ్మార్వో శ్రీరామ్మూర్తి, సమ్మిళిత విద్య కో ఆర్డినేటర్ ఎస్‌కె.సైదులు, ఏఏపీసీ చైర్మన్ లావణ్య, హెచ్‌ఎం మాధవ రావు, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రవీంద్రకుమార్, అరుణ, శారద, సుభద్ర, పద్మ, జరీనా భాను, మౌలాబీ, రాము, అర్జున్ తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

సుజాతనగర్: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని నిమ్మల గూడెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై ఎం.రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బండి సుజాత (40) శనివారం ఉదయం తన ఇంటి సమీపంలో విగతజీవిగా పడి ఉంది. సుజాత భర్త నాగ రాజు వైద్యం నిమిత్తం ఊరెళ్లాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి మెడపై గాయాలు ఉండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సేవ చేయడం అదృష్టం

కొత్తగూడెంఅర్బన్: ప్రజాసేవ చేసే అవకాశం దొరకడం అదృష్టమని, ఐదేళ్లు తనను ఆదరించి అన్ని విధాల సహకరించిన ప్రజలకు 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి అన్నారు. శనివారం రాజీవ్ పేద ప్రాంత సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తగూడెం ఫుడ్‌కోర్ట్ వారు బండారి దంపతులను సత్కరించారు. సమైక్య అధ్యక్షురాలు మునిగ సుజాత, ఆర్పి రాజ్యలక్ష్మి, రూప బండారి, ఓబీలు మురళి కుమారి, ఆశా ఏ.లక్ష్మి, కమిటీ అధ్యక్షులు వరలక్ష్మి, రాజేశ్వరి, రాధిక, వనజ, సరోజ ఉన్నారు.

పూబెల్లి నుంచి పథకాల పంపిణీ

ఇల్లెందురూరల్: ప్రభుత్వం ప్రకటించిన నాలుగు సంక్షేమ పథకాల పంపిణీ కోసం మండలంలోని పూబెల్లి గ్రామాన్ని అధికారులు ఎంపిక చేశారు. ఆదివారం పంచాయతీ పరిధిలో అర్హులకు రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ధన్‌సింగ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరవుతారన్నారు.

గణతంత్ర వేడుకలకు సిద్ధం..

ముస్తాబైన ప్రగతిమైదాన్, ప్రకాశం స్టేడియం
- వార్డుల్లోనూ ఏర్పాట్లు పూర్తి

కొత్తగూడెంఅర్బన్/ సింగరేణి కొత్తగూడెం: గణతంత్ర దినోత్సవ వేడుకలకు కొత్తగూడెం జిల్లా కేంద్రం ముస్తాబయ్యింది. ఈ మేరకు గణతంత్ర వేడుకలకు ప్రగతి మైదన్, ప్రకాశం స్టేడియంలు సిద్ధమయ్యాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాళ్ల ఏర్పాటు వంటి పనులను జరుగుతున్నాయి. అదేవిధంగా పట్టణంలోని వార్డుల్లో, వీధుల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఎమ్మెల్యే, వార్డు కౌన్సిలర్లు చేసేందుకు కార్యకర్తలు జెండాలను ముస్తాబు చేసి, కాగితాలతో చేసిన మువ్వెన్నల జెండాలను తోరణాలు కడుతున్నారు. పట్టణంలోని చిరువ్యాపారులు మువ్వన్నెల జెండాలను, కాగితపు తోరణాలు, ఇతర సామగ్రిని అమ్ముతున్నారు. వేడుకలు నిర్వహించే వారు దుకాణాల వద్దకు చేరుకుని కొనుగోలు చేస్తున్నారు. వీటితో పాటుగా వస్త్ర దుకాణాలలో కూడా మూడు రంగులతో ఉన్న డ్రెస్‌లను పెట్టి అమ్మకాలు చేస్తున్నారు.

పెరేడ్ పరిశీలన..

ఇల్లెందు: పట్టణంలోని 24 ఏరియా సింగరేణి గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహించే సెక్యూరిటీ, పెరేడ్‌ను ఏరియా జీఎం వి.కృష్ణయ్య పరిశీలించారు. డీజీఎం పర్సనల్ జీవీ మోహన్ రావు, అధికారులు వెంకటేషం, అంజిరెడ్డి, మొండయ్య, పెరేడ్ కమాండర్ రమేష్ ఉన్నారు.


ముస్తాబైన ప్రకాశం స్టేడియం


ప్రగతిమైదాన్‌లో..


ఏర్పాటుచేసిన స్టాళ్లు..


జెండా అమ్మకాలు


ఇల్లెందులో పరేడ్‌ను పరిశీలిస్తున్న జీఎం

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


మాట్లాడుతున్న డీఎస్పీ సతీష్ కుమార్

పాల్వంచ: ప్రతీ ఒక్కరు ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని, రోడ్డు ప్రమాదాలు లేకుండా చూసుకోవాలని డీఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆటో, టాక్సీ, టాటా మ్యాజిక్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పక ఉండాలని, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దని, మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు ఇవ్వొదన్నారు. ప్రయాణికులపై మర్యాద పూర్వకంగా ఉండాలన్నారు. పీఎంఎస్‌బీవై, పీఎంజేజీబీవై బీమా యోజన పాలసీల గురించి వివరించారు. ఏఎంవీఐ ఉమర్ ఫరూక్, సీఐ సతీష్ కుమార్, ఎస్సై సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రక్షణ సూత్రాలతో ప్రమాదాల నివారణ


పరిశీలనకు సిద్ధమైన సింగరేణి అధికారులు

సింగరేణి(కొత్తగూడెం): రక్షణ సూత్రాలు విధిగా పాటిస్తే ప్రమాద రహిత సింగరేణిగా పేరువస్తుందని కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. కొత్తగూడెం ఏరియా పరిధిలోని పీవీకె–5 ఇంక్‌లైన్ గనిని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గనిలోని సీఎమ్మార్ ప్యానల్, గ్యాస్ రాకుండా సీల్ చేసిన గోడలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గనిలో అధికారులు సూచించిన రక్షణ సూత్రాలను అందరు తప్పకుండా పాటించాలన్నారు. ఆక్టింగ్ ఏజెంట్ శ్రీ రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, గని మేనేజర్ డాక్టర్ ఎం వీఎస్‌ఎస్ శ్యామ్ ప్రసాద్, అడిషినల్ మేనేజర్ సలీం, సేఫ్టీ ఆఫీసర్ కిషోర్‌బాబు, వెంటిలేషన్ ఆఫీసర్ శ్రీకాంత్, సర్వేయర్ ప్రదీప్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలోని తాటిపల్లి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు రూ.70 వేల విలువ చేసే దుస్తులను శనివారం పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.15 వేలు అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు తాటిపల్లి శంకర్‌బాబు, జమైతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్, హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శంకర్, కరీం, శాంతిశ్రీ, సరస్వతి, శ్రీనివాస్, బాలు, ప్రేమ్ కుమార్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

క్షయ నివారణపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

టేకులపల్లి: మండలంలోని సులానగర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ, బీసీ బాలుర గురుకులంలో విద్యార్థులకు క్షయ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇల్లెందు డివిజన్ క్షయ నివారణాధికారి శంకర్, హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి మాట్లాడగా ప్రిన్సిపాళ్లు సులోచన రాణి, సంతు, రవీందర్, వార్డెన్లు వెంకటేశ్వరరావు, కళ్యాణి, సూపర్‌వైజర్ నాగబండి వెంకటేశ్వర్లు, స్టాఫ్‌నర్సులు సరిత, రేష్మ, సీతాదేవి, శైలజ, ఏఎన్‌ఎం సులోచన, మజహరి, లక్ష్మి, పద్మ అరుణ, నాగమణి ఉన్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

పాల్వంచ: రక్తదానం ప్రాణదానంతో సమానం అని, ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని శనివారం పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వజ్రా హోటల్ సమావేశ హాల్ నందు రిలయన్స్ స్మార్ట్ సహకారంతో మేనేజర్ పెద్దపల్లి మహేష్, ఉలవపూడి వెంకట గౌతమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కొత్వాల ప్రారంభించారు. మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, రామలింగం, దేవదాస్, వెంకన్న, మహేష్, రాము, నవీన్, రాము, సత్యనారాయణ, నరసింహారావు, రమేష్, మహేశ్, సతీష్ ఉన్నారు.

దరఖాస్తుల వెల్లువ

పాల్వంచరూరల్: నాలుగు రోజులపాటు మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీల పరిధిలో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. ఇళ్ల కోసం 11,343, ఆత్మీయ భరోసా కింద 3,281 వచ్చాయని ఎంపీడీఓ కె.విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.

సభను జయప్రదం చేయండి

టేకులపల్లి: ఈనెల 31న ఇల్లెందు ఎల్లన్న భవనంలో జరిగే కాంట్రాక్టు కార్మికుల రాష్ట్ర రెండో మహాసభను జయప్రదం చేయాలని టీయూసీఐ ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా నాయకుడు షేక్ షఫీ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం టేకులపల్లిలోని సింగరేణి హైటెక్ కాలనీలో మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. శివయ్య, సూర్య, నాగమణి, జ్యోతి, బాలు, ఉప్పలయ్యా, సలీం, ప్రసాద్, ఎర్రమ్మ పాల్గొన్నారు.

అర్హులకు పథకాలివ్వాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుజాతనగర్: ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా వంటి ప్రభుత్వ పథకాల్లో అర్హులకు అవకాశం కల్పించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సింగభూపాలెం పంచాయతీ కార్యదర్శి రహీంకు శనివారం వినతిపత్రం అందజేశారు. నాయకులు కాట్రాల తిరుపతిరావు, వెంకయ్య, చేతుల సుందర్ రావు, బడుగుల శివ, కాకటి ఆండ్యే, నాగేశ్వరరావు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ..


సూపర్‌బజార్(కొత్తగూడెం): క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్


కొత్తగూడెంటౌన్: జిల్లా కోర్టులో..

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఐఎల్‌పీఏ) క్యాలెండర్లను కలెక్టర్ జితేష్ వి.పాటిల్ శనివారం ఆవిష్కరించారు. ఐఎల్‌పీఏ జిల్లా కన్వీనర్ గోపికృష్ణ, న్యాయవాదులు వివి.సుధాకర్, బండ్ల రాజశేఖర్, నరసింహోజు నరసింహాచారి, మహిళా న్యాయవాది భానుప్రియ, న్యాయవాదులు కామేష్, ఎర్రపాటి కృష్ణ, షాజహాన్ పర్వీన్, కట్టకోజుల నాగేశ్వరరరావు, శ్రీధర్, ఎల్ వెంకటదుర్గారావు, మారపాక రమేష్, యాస యుగంధర్, అంకుష్‌పాషా, శ్రీరాములరవి, రామారావు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల ఫోరం..

చుంచుపల్లి: జిల్లా పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం సంఘం డైరీ–2025ను శనివారం ఐడీఓసీ కార్యాలయంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆవిష్కరించారు. టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు రామారావు, పంచాయతీ కార్యదర్శుల జిల్లా ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్, వంశీ కృష్ణ, తాఫిక్, రేష్మ బేగం, రవి తదితరులు పాల్గొన్నారు.

టీపీయూఎస్..

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్లను కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, అసోసియేట్ అధ్యక్షులు గొట్టిముక్కుల మహేందర్, ఆర్గనైజేషన్ కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొండ సర్వేశ్వరరావు, చిప్ప వెంకటరమణ, జాయింట్ సెక్రెటరీలు కొంది పద్మజ, పశికంటి మాధవి, వేముల రాజేశ్వర్, కుచన మనోహర్, వెంకట రత్నం, పిండిపోలు బుజ్జికన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఉద్యోగుల..

సింగరేణి(కొత్తగూడెం): ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం క్యాలెండర్లు, డైరీలను కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షులు తెల్లం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు పెండేకట్ల కృష్ణయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ బుగ్గా రామనాథం, జిల్లా అధ్యక్షులు పాలెబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఈసాల కృష్ణయ్య, ఆదివాసీ అడ్వకేట్ అధ్యక్షులు ఆరెం పాపారావు, నాయకులు తాతారావు, రామయ్య, ప్రకాశ్, కుంజా సందీప్, జివ్వాజి, ప్రణయ్‌కుమార్, నరేష్, కృష్ణయ్య, నారెం కావ్య, వెంకటరమణ పాల్గొన్నారు.

మైనార్టీ ఉద్యోగుల అసోసియేషన్..

కొత్తగూడెంరూరల్: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ క్యాలెండర్లను కలెక్టర్ జితేష్ పాటిల్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు హబీబ్ అల్లా బేగ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముంతాజ్ అలీ, అసోసియేట్ అధ్యక్షులు గౌస్‌పాష, గౌరవ సలహాదారులు సైదులు, ఉపాధ్యక్షుడు షేక్ జానీ, మియా, అదనపు కార్యదర్శి గౌస్, కోశాధికారి యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

జ్యూడిషియల్ ఎంప్లాయిస్..

కొత్తగూడెంటౌన్: జిల్లా కోర్టులో జ్యూడిషియల్ ఎంప్లాయిస్ క్యాలెండర్, డైరీని జిల్లా జడ్జి పాటిల్ వసంత్ ఆవిష్కరించారు. జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ గొల్లపూడి భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సిటి బత్తుల రామరావు, ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు రామిశెట్టి రమేష్, రవికుమార్, సురేష్, శ్రీరంగం రామకృష్ణ, మల్లికార్జునరావు, రమేష్, మీనాకుమారీ, ప్రమీల, రమణ, కృష్ణకుమారీ ఉన్నారు.

సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో..

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ క్యాలెండర్‌ను సింగరేణి ప్రధాన కార్యాలయ ఆవరణలో అసోషియేషన్ జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యానారాయణరావు ఆవిష్కరించారు. నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో ప్రతిభ


బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

పాల్వంచరూరల్: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో చిత్రలేఖన పోటీల్లో జగన్నాథపురం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ మేరకు విద్యార్థినులు ఎల్.స్రవంతి ద్వితీయ బహుమతి, యేసు మని తృతీయ బహుమతులను కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. వీరిని ఎంఈఓ, హెచ్‌ఎం శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయులు బాల్య, శ్రీనివాస్, పాపారావు, వెంకట్‌రెడ్డి, సత్యవతి, వెంకటమ్మ, భవానిదేవి, దుర్గాశైలజ, మని, మాధవి అభినందించారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో...

సింగరేణి(కొత్తగూడెం): జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సిద్ధార్ద్, మాన్విత్, రేయాన్ షరీఫ్‌లు సత్తా చాటారు. వీరికి కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం ప్రభుదయాల్ వీరిని అభినందించారు.

పోటీల్లో పాల్గొనాలి

పాల్వంచ: విద్యార్థులు సృజనాత్మకతను వెలికి తీయాలని, అందుకు పోటీల్లో పాల్గొనాలని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం విజయ ప్రకాష్, హెచ్‌ఎం రాణి అన్నారు. శనివారం స్థానిక ఒడ్డుగూడెం పాఠశాలలో విద్యార్థులకు డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. రామ్, నదియా పాల్గొన్నారు.

భూపాలపల్లి సింగరేణి కార్మికుడు మృతి

సింగరేణి(కొత్తగూడెం): భూపాలపల్లి 6 ఇంక్‌లైన్‌లో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొలుగూరు గట్టయ్య(50) కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆయన మూడు నెలలుగా కోమాలో ఉండగా కొన్నాళ్లు హైదరాబాద్‌లో చికిత్స చేయించాక నెల క్రితం సింగరేణి ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఈ మేరకు పరిస్థితి విషమించి శనివారం గట్టయ్య మృతి చెందడంతో కొత్తగూడెం గౌతంపూర్‌లోని ఆయన సోదరుడు వెంకటస్వామి ఇంటికి మృతదేహాన్ని తరలించారు. కార్మిక సంఘాల నాయకులు ఎండీ.రజాక్, ఎస్‌కే.గౌస్, ఎండీ.సత్తార్‌పాషా, రామారావు, మందా సంజీవ్, కొలుగూరు శ్రీనివాస్, లెనిన్‌బాబు, మైస రాజేశ్, నగేష్, మొయినొద్దీన్, కొమరయ్య తదితరులు నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

భగత్‌సింగ్ నగర్‌గా ఇళ్ల స్థలాల ప్రాంగణం


బోర్డును ఆవిష్కరిస్తున్న సీతాలక్ష్మి

కొత్తగూడెంఅర్బన్: గృహలక్ష్మీ పథకం కింద పాత కొత్తగూడెం డబుల్ బెడ్ రూంల ప్రాంతంలో 75 గజాల స్థల ప్రాంగణానికి భగత్ సింగ్ నగర్‌గా నామకరణ చేసిన బోర్డును శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మీ, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జములయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కేశంశెట్టి సుజాత, కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, కోలాపూరి ధర్మరాజు, బండి నరసింహా, మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, విజయ్, అంబుల వేణు, తంగెళ్ల లక్ష్మణ్, మోరే రూప పాల్గొన్నారు.

కాసాని మృతి తీరని లోటు


నివాళులర్పిస్తున్న నాయకులు

ఇల్లెందు: కాసాని ఐలయ్య మృతి తీరని లోటని సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ అన్నారు. ఈ మేరకు ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కృష్ణ, మోహన్ రావు, ఖాదర్,బోస్, సర్వర్, లక్ష్మీ, సంధ్య ఉన్నారు.

జూలూరుపాడు: సీపీఎం నాయకులు కాసాని ఐలయ్య మృతదేహాన్ని సీపీఎం మండల నాయకులు సందర్శించి నివాళులర్పించారు. సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం, నాయకులు బానోత్ మధు, వల్లమల్ల చందర్‌రావు, మాళోత్ రాములు, గోవిందు, దానయ్య, సీతారాములు, మౌలాలి, బోడా అభిమిత్ర, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఐలయ్య మృతికి సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ మండల కమిటీ శనివారం సంతాపం తెలిపింది. రాయల సిద్ధు, తాటి నరసింహారావు, జవహర్‌లాల్, బాబురావు, పద్మ, సారయ్య, కేశవరావు, తదితరులు ఉన్నారు.

నేడు ట్యాంక్‌బండ్ ప్రారంభం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్‌లో గల ప్రగతివనంలో పనుల్లో భాగంగా దన్‌బాద్ చెరువును మరో ట్యాంక్‌బండ్‌గా రూపొందించారు. ఈ ట్యాంక్‌బండ్‌ను ఆదివారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ ప్రారంభించనున్నారు. ఫౌంటెన్, వాకింగ్‌ట్రాక్, బోట్‌షికారుతోపాటు ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

యూనిఫామ్ పంపిణీ


పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెం పట్టణం గొల్లగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సుమంగళి క్రియేషన్స్ అధినేత తాటి పండ్ల రోహిత్ బాబు వారి తండ్రి విశ్వంబాబు జ్ఞాపకార్థం అందించిన యూనిఫాంలను కౌన్సిలర్ రాజకుమారి, మాచర్ల శ్రీనివాసులు విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ ఖాసీంపాషా, టీచర్ల నెహ్రూ, శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ జన్మదిన వేడుకలు

ఇల్లెందురూరల్: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా శనివారం మండలంలోని బాలాజీనగర్‌లో మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, మాజీ సర్పంచ్ యాకూబీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యాకన్న, మహేష్, నాగేశ్వరరావు, లోక్యా, పద్మ, లక్ష్మి, స్వాతి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జూలూరుపాడు: మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మందెరకల సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా శనివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు కొర్సా రమేష్ పరామర్శించి రూ.4000 ఆర్థికసాయాన్ని అందజేశారు. వెంకటేశ్వర్లు, వీరభద్రం, హనుమంతరావు, జగదీష్, మహేష్, నరసింహారావు పాల్గొన్నారు.

ఓటు హక్కు పౌరుల అస్థిత్వానికి ప్రతీక

ఓటు హక్కు పౌరుల అస్థిత్వానికి ప్రతీకని, ప్రపంచ స్థితిగతులు మార్చే శక్తి ఓటుకు ఉంటుందని పలువురు వక్తలు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మానవహారాలు, ర్యాలీలు నిర్వహించారు. ఓటుహక్కుపై ప్రతిజ్ఞ చేయించారు.

– సాక్షి నెట్‌వర్క్


జూలూరుపాడులో..


ఇల్లెందు: మానవహారంలో విద్యార్థులు..


ఇల్లెందురూరల్: ఓటు హక్కుపై ప్రతిజ్ఞ ..


సింగరేణి(కొత్తగూడెం): మాట్లాడుతున్న నాయకులు


కొత్తగూడెంఅర్బన్: గ్రంథాలయంలో..